

## ఉడిత్యాల కోట మైసమ్మకు గుడి దాత శ్రీధర్ గౌడ్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఒడిత్యాల గ్రామంలో కోట మైసమ్మ గుడి అధ్వాన్నంగా ఉండటంతో గుడి నిర్మించేందుకు తనఎంత ఖర్చయినా పెట్టుకుంటానని శ్రీధర్ గౌడ్ కోరిక మేరకు గ్రామస్తులు గుడిని నిర్మించారు. బోనాల సందర్భంగా తాను రాలేకపోయినందున శనివారం కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో హెూమము నిర్మించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవుల నరేందర్ తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆవుల నరేందర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా శిథిలావస్థలో ఉన్న కోట మైసమ్మ దేవాలయాన్ని తన సొంత డబ్బులతో గుడి నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 ఆదివారం 11 జూన్ 2023




# మూడేళ్లుగా రైతుల నిరీక్షణ...

- సాదా బైనమాల క్రమబద్ధీకరణ కోసం రైతుల ఎదురుచూపులు
- రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా వైనం



నవ తెలంగాణ- అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం లో వందల ఎకరాలు భూములు వివాదాల్లో ఉన్నాయి. సాదా బైనామాల పై కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2014 ,2016లో ,2020 జూన్ లో మూడు సార్లు సాదా బైనమాల భూములు కొనుగోలు పై క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దరఖాస్తులు స్వీకరించింది. దీంతో తెల్ల కాగితాలు సాదా బైనమాలపై కొనుగోలు చేసిన రైతులు ఎంతో ఆశపడ్డారు. ప్రభుత్వం ఆదేశించినట్లుగా రెవెన్యూ అధికారులు సూచన మేరకు అన్‌లైన్లో దరఖాస్తులు చేసుకున్నారు. గత మూడేళ్లగా సాదా బైనమాల దరఖాస్తుల ప్రక్రియ ఆగిపోవడంతో సాదా బైనమాల తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన రైతులు నిరుత్సాహంతో ఉన్నారు.

రెవెన్యూ అధికారులు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలి అంటూ కాలక్షేపం చేస్తున్నారు. మరోపక్క కొనుగోలు చేసిన రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. పెద్దమనుషుల సమక్షంలో తెల్ల కాగితాలపై భూములు కొనుగోలు చేసిన రైతులు చాలా ఏళ్లగా అనుభవిస్తూ వ్యవసాయం చేస్తున్నప్పటికీ వారి పేరుపైన పట్టా నమోదు కాకపోవడంతో ఇటు రైతుబంధు పంట రుణాలకు నోచుకోవడం లేదు. మూడేళ్ల గడుస్తున్నప్పటికీ సాదా బైనమాల కొనుగోలు పై ఇలాంటి స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో 20 మండలాలు ఉన్నాయి. ఉప్పునుంతల మండలంలో 346 దరఖాస్తులు, చారకొండ మండలంలో 35 దరఖాస్తులు ,లింగాల మండలంలో 236 దరఖాస్తులు, బలమూరు మండలంలో 270 దరఖాస్తులు, అమ్రాబాద్ మండలంలో 77 దరఖాస్తులు ,ఇలా 20 మండలాలలో 8168 దరఖాస్తులు ఆయా మండలంలో మీ సేవ కేంద్రాలలో రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. కంబదీకరణ కోసం ఎదురుచూస్తున్నారు. భూముల సమస్యలు పరిష్కరించాలని ధరణి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూముల సమస్యలు పరిష్కరించడానికి ధరణి అనే నూతన సాఫ్ట్వేర్ అమలు చేస్తుంది. అది అమల్లోకి వచ్చి ఐదేళ్ల గడుస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో భూముల సమస్యలు పరిష్కారం కాక రైతులు ఆందోళన పడుతున్నారు. ఆశించిన స్థాయిలో ఫలితాలు కల్పించడం లేదు. మా తాతలు, తండ్రులు అనుభవించిన స్థిరాస్తిలోనే మేము కూడా అనుభవిస్తున్నాము. కానీ ఆ భూములపై మాలకు ఎలాంటి హక్కులు లేకపోవడంతో పంట రుణాలు, రైతుబంధు లాంటి సౌకర్యాలు కోల్పోతున్నామని చాలామంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే సాదా బైనా మన పైన కొనుగోలు చేసిన భూములకు క్రమబద్ధీకరణ చేసి అనుభవిస్తున్న వారికి పట్టా పసిపిస్తకాలు ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.. సాదా బైనమాల క్రమబద్ధీకరణ హైకోర్టు పరిధిలో ఉంది.



> గత 15, 20 ఏళ్ల క్రితం భూముల క్రయ విక్రయాలు పెద్దమనుషుల సమక్షంలో, తెల్ల కాగితాలపైనే జరిగేవి. గ్రామీణ ప్రాంత ప్రజల నమ్మకాలపై కోట్లు విలువచేసే భూములు కొనుగోలు , త్రయాలు జరిగేవి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూములకు విలువ పెరిగింది.

### కృష్ణయ్య, తహసీల్దార్ అచ్చంపేట



సాదా బైనమాల (తెల్ల కాగితాలపై) కొనుగోలు చేసిన రైతులకు భూములు క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. అచ్చంపేట మండలంలో 34 సాదా భైరవ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ సాదా బైనా మన క్రమదీకరణ విషయం హైకోర్టులో పెండింగ్ లో ఉంది. కావున రైతులు గమనించగలరు.

## తెలంగాణ వచ్చాకే తండాల అభివృద్ధి

- 5 లక్షలతో గైరాన్ తండాలో సీసీ రోడ్డు
- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

నవతెలంగాణ-జడ్చర్ల

తెలంగాణ రాష్ట్రం వచ్చాక తండాలు గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మణ్ తండా పంచాయతీ పరిధిలోగల గైరాన్ తండాలో దాదాపు 500000/00 ఐదులక్షల రూపాయల జడ్పీ నిధులతో సీసీ రోడ్డు వేసేందుకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పట్టణాలకు దీటుగా తాండలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో పట్టణాలకు దీటుగా తాండలు ఎంతో అభివృది చెందడం జరుగు తుందన్నారు. తారు రోడ్లు, సీసీ రోడ్లు,24 గంటల కరంటు, ప్రతి ఇంటికి ప్రతి రోజు మంచి నీళ్ళ సరఫరా, స్మశానవాటికలు,నర్సరీలు, అందు బాటులో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అన్ని వసతులు కల్పించారన్నారు.గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్, మూడ డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, నవీన్‌రెడ్డి, ఆంజనేయులు, కొమురయ్య, వార్డ్ మెంబర్స్ వెంకటమ్మశంకర్, రతన్,అశోక్ గౌడ్,నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి జైలు శిక్ష

నవ తెలంగాణ - మిడ్జిల్

మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మోసం చేసి గర్భవతి చేసి తప్పించుకుని తిరుగుతున్న కేసుల్లో నిందితుడికి జువైనల్ కోర్టు జడ్జి శ్రీదేవి మూడేళ్ల కఠినంగార శిక్ష విధించినట్లు ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వల్లభరావు పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి ఆపై మైనర్ బాలికను గర్భవతి చేసి తప్పించుకుని తిరుగుతున్న రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన బైండ్ల నాగరాజు. పెళ్లి చేసుకుంటానని మోసం చేస్తూ మూడు సంవత్సరాల నుంచి తప్పించుకుంటూ తిరుగుతున్న నాగరాజు పై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాక్షాదారాలను జువైనల్ కోర్టులో ప్రవేశపెట్టి కోర్టు విచారించగా ఇట్టి నేరస్తుడికి. ఫోక్సో చట్టం ప్రకారం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షను జువైనల్ కోర్టు శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ కేసులో సాక్షాదారాలను మరియు పరిశోధన క్రమాన్ని సమర్థవంతంగా చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ జములప్ప కోర్టు పిపి బాబురావు సదరు కోర్టు కానిస్టేబుల్ నాను నాయక్ సంయుక్తంగా సాక్షులను కోర్టు ముందు ప్రవేశపెట్టి వారి వాంగ్మూలాన్ని పరిశోధించిన అనంతరం జువైనల్ కోర్టు జడ్జి శ్రీదేవి శిక్ష విధించినట్లు తెలిపారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ -మహమ్మదాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమైందని వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ అన్నారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవాన్ని తహసీల్దార్ ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా పరిపాలన సౌలభ్యం కలిగించారని తెలిపారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు సాగు, తాగునీటి కష్టాలు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా తీర్చిందన్నారు. దివ్యాంగులకు ఆసరాపించును మరో వెయ్యి రూపాయలను పెంచడం ఎంతో హర్షనియమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ చెన్నయ్య,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్,ఏఈలు మదిలేటి, ముతిన్,సర్పంచులు వెంకటరామ్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,నాయకులు కేయం నారాయణ, గోపాల్ రెడ్డి,కురవ కృష్ణ,గోవింద్ రెడ్డి యాదయ్య, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఎగ్జామ్స్ గట్టుదిట్టమైన భద్రత

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆదివారం జరుగుతున్న గ్రూప్-1 ఎగ్జామ్స్ సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తే నిర్యహించిన జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా మహబూబ్ నగర్ టౌన్ లో 34 పరీక్ష కేంద్రాలలో 8 రూట్లుగా విభజించి 145 మంది సిబ్బందిని బందోబస్తే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెప్పారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం



నవతెలంగాణ - మహమ్మదాబాద్

బీసీ కులాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయలు సహాయం ప్రకటించడం ఎంతో హర్ష నియమని ఆరెకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్,ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు వెంకటేష్ లు అన్నారు.శనివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ దగ్గర ఉమ్మడి గండిడ్ మండల ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ,మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధిలోకి రావాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయలు సహాయం ప్రకటించారని అన్నారు. ప్రజల యొక్క స్థితిగతులును మార్చేందుకు కుల వృత్తుల వారిని ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం చేయడం పేద ప్రజలను ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. ఈ కులవృత్తులకు ఇవ్వడం వల్ల వ్యాపార నిమిత్తం ఆసరాగా ఉంటుం దన్నారు. ఉమ్మడి మండలంలో ఆరెకటికెలందరూ ఈ పథకం ఈనెల 20వ తేదీ వరకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని వారు వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహేందర్ జీ,భీమాజీ, రాజు ఎ పాల్గొన్నారు.

## పేదింటికి ఆడపిల్లల విహానికి ప్రభుత్వం భరోసా : ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఊట్కూర్



కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడ పిల్లల వివాహానికి భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఉట్కూరు మండ లానికి చెందిన 13 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేదలకు వరంలా ఉన్నాయన్నారు. అనేక రకాల సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం ప్రగతిని సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు లక్ష్మారెడ్డి శివరామరాజు, వీఆర్‌పి రాజప్ప ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడ కూతురి పెళ్లికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలం కేంద్రానికి చెందిన సర్దార్ తన కూతురి వివాహానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. ఈ ఆర్థిక సహాయాన్ని శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఇబ్రహీం బీఆర్ఎస్ నాయకులు లింగం వెంకటేష్,కాళ్ళరాజు దానం జగన్ ,రాజు, సైపుద్దీన్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## వచ్చే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



నవతెలంగాణ- మిడ్జిల్

కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వికలాంగులకు 6000 పింఛను ఇవ్వాలని ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాది ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 12న మహబూబ్‌నగర్ పట్టణంలో ఉదయం అనాథ పిల్లలకు ప్రభుత్వ పరంగా అన్ని రంగలో ప్రతినిత్యం కల్పించాలని కోరారు. చర్చ అదే విధంగా మధ్యాహం 12:00 గంటలకు వికలాంగులకు ఆరు వేల పెన్షన్ పెంచాలని కలెక్టరెట్ ముందు ధర్నా 4 గంటలకు రాయల్ ఫంక్షన్ హాల్ గ్రౌండ్ ప్రక్కన కొత్త బస్టాండు దగ్గర జరిగే ఉమ్మడి జిల్లా అనుబంధ సంఘాల సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు ఉమ్మడి జిల్లాలోని అన్ని సంఘాల నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బుచ్చయ్య, సీనియర్ నాయకులు బాలయ్య రాములు,మావిల్లా వెంకటయ్య, రవీంద్ర, రాధాకృష్ణ,నాయకులు ప్రశాంత్,బల్ నర్సింహ, అంజి,రమేష్,రాజు,దాన్ రాజ్,జంగయ్య చిన్నయ్య,నరేష్, పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కొర్రతాండ గ్రామ పంచాయతీకి చెందిన కేతావత్ స్వాతి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పగాడ సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు .ఈ కార్యక్రమంలో కొర్ర తండా సర్పంచ్ హన్య నాయక్, పెంట్యా నాయక్, బాలు నాయక్, దేవిజా నాయక్, బాసు నాయక్ , నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- గృహలక్ష్మి పథకం 3 లక్షల నుంచి 5 లక్షల పెంచాలి.
- సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ- వంగూరు

తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు వంగూరు మండలంలో రంగాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాల పేరుతో మతాల పేరుతో మత చిచ్చు పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా బీజేపీ ప్రజల్ని మోసం చేస్తుందన్నారు ఎన్నికలు సీట్లు మీద ఉన్న దాశ ఉద్యోగుల పైన ప్రజా సమస్యల పైన ఏమాత్రం లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలు పబ్బం గడుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న గృహ లక్ష్మీ పథకానికి మూడు లక్షలు బదులుగా ఐదు లక్షలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుకు సబ్సిడీ విత్తనాలు పనిముట్లు ఇవ్వడంతో పాటు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని సూచించారు. ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అదే విధంగా సీపీఐ(ఎం) కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీను వాసులు, దేశ నాయక్, సి ఆంజనేయులు, బి ఆంజనేయులు, వంగూరు మండల కార్యదర్శి బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శివవర్మ,నరసింహ, మల్లేష్ ,ఈశ్వర్, తార సింగ్, దశరథం, అంతటి కాశన్న, నాయకులు మల్లయ్య, నాగయ్య, బండి రాములు, బాలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఆడకూతురు పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామపంచాయతీలోని నర్సంపల్లి తాండకి చెందిన కేతవత్ రామ్ దాస్ నాయక్ కూతురు మస్రు శ్రావణి పెండ్లికి 10,000/- రూపాయలు మరియు సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీలోని రాయికుంట తండకు చెందిన సభావట్ రాములు నాయక్ కూతురు స్వప్న వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యురెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్, నర్సంపల్లి తాండ పార్టీ ప్రెసిడెంట్ రాజారామ్ నాయక్, భాస్కర్ నాయక్, ఠాగూర్ నాయక్, రూప్సింగ్ నాయక్, రవి నాయక్, రాజు నాయక్, నవీన్ నాయక్, రాహుల్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## హార్వెస్టర్ కోతలతో రైతన్నకు నష్టం

- వరి కోయలలో పోషకాలు అధికం
- అవగాహన లేక కాల్చుతున్న అన్నదాతలు



నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రధాన ఆహార పంట అయినా వరికో తల అనంతరం కోయకాలను చాలామంది రైతులు పంట పొలాలలోని కాల్ చేస్తున్నారు. దీంతో పంటలకు నష్టం వాటిల్లుతోపాటు అనేక చోటు చేసు కుంటున్నాయి. ప్రతి సీజన్లో చెబుతున్న రైతులు పట్టించు కోవడం లేదు వరి పంటలలో సాధా రణంగా ఎంత దిగుబడి వస్తుందో దాదాపు అంతే మోతాదులో గడ్డి వరి కొయ్యలు లభ్యమవుతాయి అయితే వరిని హార్వెస్టర్ కోతలు కోయడం వల్ల గడ్డి చేనులోనే ఉండిపోతుంది ప్రతి సంవత్సరం పసి సంపద తగ్గిపోవడంతో రైతులు గడ్డిని తీసుకు వెళ్లడానికి ఆసక్తి చూపకపోవడం జరుగుతుంది అయితే పొలంలో పడివేసిన గడ్డి పొడి దుక్కి దున్ని తప్పుడు నాగేండ్లకు అడ్డుగా వస్తుండడంతో పాటు సరైన లోతుగా రాదను దమ్ము చేసిన తర్వాత కుళ్ళి పోవడానికి చాలా సమ యం పడుతుందో నో ఇలా రకరకాల అపోహల వల్ల రైతులు పొలాల్లోనే గడ్డిని కోయ కాలను కాల్చుతున్నారు. కొయ్య కాలనీ కాల్ చేయడం వల్ల నేలకొందాల్సిన సేంద్రియ పదార్థాలు అందకుండా పోతాయి నేల పొరల్లో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు నశించిపోతాయి పంట కాలంలో వేసిన ఎరువులలో నాణ్యత దిగు బడికి వాడుకోగా మిగిలిన పోషకాలు కొయ్య కాళ్ళ లోనే ఉండిపోతాయి. వాటిని కాల్చడం వల్ల నేలకు లాభం ఉండదు అలాగే కొన్నిసార్లు పెద్ద ఎత్తున పక్క పొలాల్లో విస్తరించి అవకాశం ఉంది దీనివల్ల పంట పొలాల్లోని వ్యవసాయ విద్యుత్ మోటర్లు స్టార్టర్లు వైర్లు పైపులు కాలిపోయే ప్రమాదం ఉంది కొయ్య కాళ్లను కాల్చకపోవడం వేసవిలో నవోదయ అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడుకోవడానికి మల్ సింగ్ ఉపయోగ పడుతుంది. పచ్చి రొట్టెగా జనుము జీలగ వంటి వాటిని పెంచుతున్నప్పుడు లభించే లభించే లభించే 40 ,45 రోజుల సమయంలో పూర్తిగా కుళ్ళి పోయి నెలలో కలిసిపోతుంది నేల భౌతిక స్వరూప స్వభావాలు మెరుగు పడతాయి కొయ్యకాలను దున్నడం వల్ల తర్వాత తర్వాత పంటకు ఎంతగానో ఉపయోగ పడుతుంది ఇప్పటికైనా రైతులు అపోహలను వీడి కొయ్యకాలను కాల్చి వేయడం మానుకోవాలి.



### దిగుబడిపై ప్రభావం



కొయ్యకాలను తగలబెడితే భూసారం తో పాటు దిగుబడిపై ప్రభావం చూపుతుంది పంట ముగిశాక పొలంలో ఉన్న గడ్డిని కాల్చివద్దని రైతులకు చాలాసార్లు అవగాహన కల్పించాం దానివల్ల కలిగే నష్టాలను కూడా వివరించాం చాలామంది రైతులు కొంత వరకు గడ్డిని కాల్ చేయడం తగ్గు తగ్గింది పూర్తిస్థాయిలో తగ్గించడానికి రైతులకు అవగాహన కల్పిస్తాం

దాకేశ్వర్ గౌడ్,మండల వ్యవసాయ శాఖ అధికారి

### రైతులకు అవగాహన కల్పించాలి

గ్రామాలలో వరి పంట కోసిన తర్వాత రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వరి కొయ్యలు కాల్చడం వల్ల కలిగే నష్టాలను కాల్చక పోవడం వల్ల కలిగే లాభాలను వివరించాలి పంట పొలాలలో గడ్డిని కాల్చడం వల్ల ప్రమాదాలు కలిగే అవకాశాలను వివరించి రైతులను చైతన్యపరచాలి

ఎండి ,మహబూబ్ పాషా
రైతు సంఘం మండల కార్యదర్శి



## 14న వైద్య ఆరోగ్య ఉత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో 14న నిర్వహించే వైద్య ఆరోగ్య ఉత్సవాలను జయప్రదం చేయాలని మండల విద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుకుగాను ఆస్పత్రిలో పరిసరాలను పరిశుభ్రం చేశామన్నారు. విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవంలో ఎమ్మెల్యే..

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని పంచాంగల్ తండాలో శనివారం ఆంజనేయ స్వామి విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొప్పులమహేశ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు 50వేల విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,వివిధ గ్రామాల ప్రజలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

ఈ నెల 11న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ తెలిపారు. శనివారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో గ్రూప్ -1 పరీక్షల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలు ఉదయం గం 10.30 ని. ల నుండి మధ్యాహ్నం గం.1.00 ల వరకు నిర్వహించటం జరుగుతుందని, అభ్యర్థులను పరీక్షా కేంద్రానికి ఉదయం గం. 8.30 ల నుండి ఉ. 10.15 గంటల వరకు పరీక్షలకు అనుమతించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించడం లేదని తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు దగ్గరలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని ఆయన తెలిపారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## 13న ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో 13వ తేదీన మానసిక రోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ అంబుజా మానసిక వైద్య నిపురాలు, వారి వైద్య సేవల నిమిత్తం మానసిక రోగులకు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని డాక్టర్ పేర్కొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవ తెలంగాణ - కొత్తకోట

సిఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వికలాంగుల పెన్షన్ 3016 నుండి 4016కు పెంచినందుకు కొత్తకోట మున్సిపల్ ఛైర్మెన్ పొగాకు సుఖేశిని విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో దివ్యాంగులు పాల్గొని సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా..మున్సిపల్ ఛైర్మెన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు,మార్కెట్ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు,కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కు..దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి దివ్యాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-కొత్తకోట

ఈనెల 11, 12, 13 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్నంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియనిషిప్ పోటీలు జరుగుతున్నాయని ఈ పోటీలకు కొత్తకోటకు చెందిన గాడ్స్ అన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ విద్యార్థులు అండర్ 09 సంవత్సరాల కుమ్మితే విభాగంలో విజయ్ కుమార్, కొందోజు దుర్గాప్రసాద్ చారి, సీనియర్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఎండి ఇంతియాజ్ పాల్గొంటున్నారని తెలిపారు.ఈ విద్యార్థులను కొత్తకోట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విజయం సాధించి బంగారు పథకాలు సాధించాలని పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా శిక్షణ ఇచ్చిన మాస్టర్లను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ విద్యార్థులను డిప్యూటీ ఫౌండర్స్ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, సీనియర్ కరాటే మాస్టర్స్ మంజునాథ్, జే సుమ, ఎండి జాంగిర్, శివరాజ్, కార్తికేయని అభినందించారు.

## ఆర్థిక సాయం కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెట్టిన రజక వృత్తిదారులకు ఒక లక్ష రూపాయల సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు నేటినుండి20-బి6బి2023 లోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాపురం శాలిస్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యాదాద్రి ,నాగర్ కర్నూల్, వనపర్తి. జిల్లాలో ఉన్న రజకులు తక్షణమే మీసేవ ద్వారా దరఖాస్తు తీసుకొని ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు కోసం జతపరచిన సర్టిఫికెట్లు లో,150000. పట్టణంలో రూ.20000. ఆదాయం ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఒక ఫోటో నివాస ధ్రువ పత్రం బ్యాంక్ అకౌంట్,18. సంవత్సరాల నుంచి. 55 సంవత్సరాల వారు మాత్రమే అర్హులు అవుతారని ఆయన అన్నారు.

# ధరణి సేవలు..

- ధరణి పోర్టల్ ద్వారా దాదాపు 33 వరకు సేవలు




నవతెలంగాణ - ఆత్మకూరు

ధరణి ప్రధాన సేవలు., ప్రజలకు ధరణి పోర్టల్ ద్వారా దాదాపు 33 వరకు సేవలు ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా.. వ్యవసాయ భూమి అమ్మకం/ బహుమతి కోసం ., భూమి పాస్ బుక్, సర్వే నంబరు, భూమి విక్రయ దాత చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు, ఫారం 60 కావలెను. పార్టీ వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి దానికి సంబంధించిన ప్రభుత్వ సేవల రుసుం చెల్లించినచో సంబంధిత పత్రములు ఆన్లైన్లో వస్తాయి. వాటిని సంబందిత మండల తహసీల్దార్ కార్యాలయంలో కొనుగోలు ,అమ్మకం దారులు వెళ్లి మార్పు చేసుకోవచ్చు. తదుపరి కొత్త పాసుబుక్కు వస్తుంది.వ్యవసాయ భూమి యువజన కోసం., ఇదివరకు ఉన్నటువంటి భూమి వివిధ భాగాలుగా విభజన కోసం ముందుగా మీ సేవ లేదా ఆన్లైన్ దగ్గరికి వెళ్లి పట్టాదారు పాసుబుక్కు వివరాలు మరియు వారసుల ఒప్పంద పత్రం లేదా ఉమ్మడి ఒప్పంద పత్రంతో సంబంధిత వారి ఆధార్ కార్డులతో ఆన్లైన్ నందు నమోదు చేసి, సంబంధిత రుసుము చెల్లించినచో వాటిపత్రములు ఇస్తారు, వాటిని సంబంధితమండల తహసీల్దార్ కార్యాలయమునకు విభజన దారులు అందరూ వెళ్లినట్లు అక్కడి సిబ్బంది సిబ్బంది సరిచేసి , విభజన ప్రక్రియ పూర్తిచేస్తారు .ఆ తర్వాత విడివిడిగా పాసు బుక్కులు వస్తాయి.

**దాక్యుమెంటు భూమి మార్పు కోసం :** రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా భూమిని కొనుగోలు చేసి మార్పు కోసం దరఖాస్తుదారండి వివరాలు, ఆస్థి వివరాలు ,రిజిస్ట్రేషన్ పత్రము సంఖ్య, సంవత్సరం, విక్రయదారి పాసుబుక్కు ,ఈసి పత్రము,ఆన్లైన్లో నమోదు చేసి , సంబంధిత రుసుము చెల్లించినచో వాటికి సంబంధించిన పత్రములు వస్తాయి, వాటిని మండల తహసీల్దార్ కార్యాలయం నందు ఇచ్చిన , మండల సిబ్బంది పరిశీలించి మార్పు ప్రక్రియ పూర్తి చేస్తారు.అనంతరం కొత్త పాస్ బుక్ వస్తుంది.నిర్దిష్ట భూమి విషయంలకు సంబంధించి., నిర్దిష్ట భూమి యొక్క స్వభావం యొక్క దిద్దుబాటు మెట్టలేదా కోస్గి లేదా సర్వే నంబర్లలో తప్పుకోవడం ఫోటో తప్పుగా పడటం కులం తప్పుగా పడటం వంటివి సరిచేసుకోనుటకు దరఖాస్తుదారులు పాసుబూక్ సంఖ్యా వివరాలు దిద్దుబాటుకు సంబంధించిన తో ఆన్లైన్లో నమోదు పత్రాలు వస్తాయి వాటిని మండల కార్యాలయం నందు ఇచ్చినచో, సిబ్బంది సరిచేసి వాటికి సంబంధించిన ఉన్నత అధికారులకు ఆన్లైన్ ద్వారా పంపించి, పరిష్కారం చేస్తారు.

**స్వీకరించిన పూలు విస్తీర్ణం తప్పు సవరణ కోసం :** ప్రస్తుతం ఉన్న భూమి విస్తీర్ణం తప్పుగా ఉన్నచో వాటి సవరణ కోసం ఆన్లైన్ నందు దరఖాస్తుదారులు ఆస్తి వివరాలు ,పాస్ బుక్ సర్వే నెంబరు, సరైన విస్తరణ స్ఫూ సేకరణకు సంబంధించిన ఆర్డర్ పత్రంతో ఆన్లైన్ చేసి, సంబంధిత పత్రాలతో, మండల తహసీల్దార్ కార్యాలయం నందు ఇచ్చినచో వారు సరి చూసి ఉన్నతాధికారులకు పంపించి సరి చేస్తారు.

**భూమి సవరణ అభ్యర్థన కోసం :** భూమి కలిగిన వారు భూమి వివరాల సవరించడం, కోసం, పట్టాదారు పేరు , సర్వేనంబరు, సవరణ కోసం మొదలగు వాటికోసం పట్టాదారు యొక్క బయోమెట్రిక్ ప్రామాణిక ద్వారా ధరణి పోర్టల్ నందు మీ సేవలో దరఖాస్తు చేసి సంబంధిత ఆధారాలు ఉంటే వాటి నమోదు చేసి ధ్రువీకరణ కోసం కలెక్టర్ కు వెళుతుంది, వారు ఆన్లైన్ నందు పరిష్కరిస్తారు.

**డూప్లికేట్ పాస్ బుక్ కోసం :** ఎవరైనా రైతులు పాసుబుక్ పోగొట్టుకున్నవారు మరొక పాసుబుక్కు కోసం దరఖాస్తు తీసుకోవచ్చు ,దీనికోసం మీ సేవ నందు ఆన్లైన్లో దరఖాస్తుదారు వివరాలు , పాస్ బుక్ వివరాలు,సర్వే నెంబరు, మొదలగు వివరాలతో ఆన్లైన్ నమోదు చేసి సంబంధిత మండల కార్యాలయం నందు అట్టిపత్రాలు ఇచ్చినచో, డూప్లికేట్ పాస్ బుక్ ద్వారా వస్తుంది.

> తెలంగాణ ప్రజలు తమ ఆస్తి నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 2020లో ధరణి పోర్టల్ ప్రారంభించింది. ఆస్తి రిజిస్ట్రేషన్లు మొత్తం విధానాన్ని ఆన్లైన్లో తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించి ధరణి పోర్టల్ తీసుకువచ్చింది.




# ఘనంగా సుపరిపాలన దినోత్సవం


పెబ్బేరులో..


కొత్తకోటలో..

నవ తెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ సుపారి పాలన దినోత్సవం పెబ్బేరు పురపాలక కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం నుండి సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు తెలంగాణ సుపరిపాలన దినోత్సవ ర్యాలీ మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో నిర్వహించడం జరిగింది. ర్యాలీలో నిత్యం మున్సిపల్ ప్రజల కొరకు పనిచేసే మున్సిపల్ వాహనాలను ముస్తాబు చేసి ర్యాలీ చెయడం జరిగింది. మరియు మున్సిపల్ కార్యాలయం లో సుపరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించి మున్సిపాలిటీ ఏర్పడ్డాక జరిగినా అభివృద్ధి పనులు గురించీ తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్, మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్ సువర్ణ వెంకట రాములు గోపిబాబు , రామకృష్ణ , ఎల్ల స్వామి, చిన్నా ఎల్లారెడ్డి అశ్విని సత్యనారాయణ, పద్మ వేణు యాదవ్, మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ఆత్మకూరు :** అమరచింత పట్టణంలోనీ మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం అధికారులు సూపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగమ్మ మాట్లాడుతూ..ఇది వరకు జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. అలాగే భవిష్యత్తులో అమర చింత మునిసిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె పేర్కొన్నారు.

**కల్వకుర్తి :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో శనివారం సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్రుత్ కుమార్, ఆర్డీవో రాజేష్ కుమార్. స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రాంగోలి కార్యక్రమం, మున్సిపాలిటీ వాహనాలకు తోరణాలతో అలంకరించి ఊరేగింపు, మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేక కార్యక్రమం, అలాగే అభివృద్ధి పనులపై కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం హర్షించతగ్గా విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి, జిల్లా నాయకులు శ్రీనుజి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 242 కేసులు పరిష్కారం



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు నందు శనివారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ ఆధాలత్ నందు మొత్తం 242 కేసులు పరిష్కారం అయ్యాయి .వీటిలో రాజ మార్గం ద్వారా 22 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఈ పిట్టి ద్వారా 160 కేసులు,ఈ కేసుల జరిమానా ద్వారా 1,81,650 రూపాయలు మరియు బ్యాంకు పిఎల్సి 53 సెటిల్మెంట్ల ద్వారా 1, 28, 23,688 రూపాయలు పరిష్కరించబడ్డాయి. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎస్. శిరీష, లోక ఆదాలత్ సభ్యులు వై తిప్పారెడ్డి ,జీకే రాములు , న్యాయ వాదులు ఏ నారాయణ గౌడ్ ,డి.అశోక్ రావు ,ముక్తేశ్వర్ ,అబ్రహం, కోర్టు కానిస్టేబుల్, బ్యాంకు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేయాలి

నవ తెలంగాణ- గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ వల్లఅదనంగా ఒక్క ఎకరానికి కూడా ప్రయోజనం చేకూర్చని చిన్నోనిపల్లి రిజర్వాయర్ ను రద్దు చేయాలనే విజ్ఞప్తి చేసిన రైతులు వినతిపత్రానికి జములమ్మ ఆలయంలో అమ్మ వారి వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. ఈ వినతిపత్రాన్ని 12వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు గద్వాల పర్యటన సందర్భంగా అందజేయనున్నామని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరుగుతున్న ఈ అతి పెద్ద ఇంజనీరింగ్ తప్పిదాన్ని సీఎంకు తెలియజేసే అవకాశం కల్పించాలని ఇప్పటికే స్వయంగా ప్రభుత్వ జిల్లా ప్రధాన అధికారులను కలసి తెలియజేశారు. తమ ఆవేదన వినతిపత్రం రూపంలో సీఎంకు చేరే క్రమంలో ఎలాంటి అడ్డంకులు కలగరాదని ముందుగా అమ్మవారి ముందు చేర్చటం జరిపారు. ఈ సమాచారాన్ని తమరి పత్రికలలో ప్రచురించాలని కోరు తున్నాము. ఐదు గ్రామాల భూనిర్వాసితులు మరియు ముంపు గ్రామ ప్రజలు చిన్నోనిపల్లి రిజర్వాయర్. పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం గద్వాల టౌన్,గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామంలోని సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా జగదీష్ కు ( చికిత్స ) నిమిత్తం ఎజూ. 70000 రూపాయలు చెక్కు లను కేశవ్ చారి శేషన్న కు ( చికిత్స ) నిమిత్తం రూ. 60 వేలు, బీచుపల్లీ వెంకటన్న కు ( చికిత్స ) నిమిత్తం రూ.16 వేలు, పెద్ద బీచుపల్లీ లక్ష్మన్న కు ( చికిత్స ) నిమిత్తం రూ. 11వేల చెక్కును అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం గారి సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,ఎంపీపి ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారాయణ, బిఆర్ఎస్ పార్టీ శ్రీనివాస్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి గోపాల్ రెడ్డి, వీరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం సాక్షిగా వివాహం

నవతెలంగాణ- తెలకపల్లి

వేద పండితుల ఆధ్వర్యంలో జరుపుకునే వివాహం చూసుంటాం కానీ అందుకు భిన్నంగా భారత రాజ్యాంగమే ఆదర్శంగా సాక్షిగా దంపతులు వివాహం చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గట్టు రాయపాకుల గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన ఆలేటి శివుడు మరియు విమల వివాహం భారత రాజ్యాంగం సాక్షిగా చేసుకున్నారు. ఈ పెళ్లి జరుపు పెద్దలుగా బోనాసి రామచందర్ నాగర్కర్నూల్ అడ్వకేట్ వివాహాన్ని చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ బిఎస్పి జిల్లా ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్, అంతటి నాగన్న పాల్గొన్నారు.. కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ దేశానికే భారత రాజ్యాంగం సాక్షిగా వివాహం చేసుకోవడం ప్రజలందరికీ ఆదర్శనీయమని కొనియాడారు ఈ వివాహానికి గట్టు రాయిపాకుల గ్రామ ప్రజలు, బంధువులు, వారి స్నేహితులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# 18న ఆన్‌లైన్ పరీక్ష

- యువశక్తిని మేలుకొల్పేందుకే..
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆన్లైన్ పరీక్ష
- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్

నవతెలంగాణ వనపర్తి రూరల్

గ్రామీణ విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి ఎదగకుండా వారిని అణగదొక్కుతున్నారని, ఈ రాష్ట్రంలో యువత విద్యారంగంలో పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఉద్యోగాలు లేక సతమతమవుతున్నారని యువతకు సముచిత స్థానం కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువశక్తిని మేలుకొలుపు దిశగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ నామకరణతో ఆన్లైన్ క్విజ్ ఈనెల 18న నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్షకు 16 నుంచి 35 సంవత్సరాల యువత కు అవకాశం ఉంటుందని ఈ పరీక్షలో గెలుపొందిన వారికి లాప్టాప్ స్మార్ట్ ఫోన్ ట్యాబ్ 10 స్మార్ట్ వాచీలు 10 పాడ్లు 10 హార్డ్ డ్రైవరు 10 పవర్ బ్యాంకులు అసెంబ్లీ నియోజకవర్గం లోని మహిళా టాపర్లకు ప్రత్యేక బహుమతులు ఉంటాయన్నారు. అదేవిధంగా ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ పరీక్ష కొరకు ఈనెల 17 లోక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్తో కూడిన ఎస్ఎంఎస్ ను పొందటానికి మిస్సుడు కాల్ ఇవ్వవలసిన నెంబర్ 7661 899 899 మిస్డ్ కాల్ ఇచ్చినట్లయితే లింకు పంపడం జరుగుతుందన్నారు. ఈ లింకునుండి క్విజ్ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. రాబోయే రోజులలో కూడా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను హంగామా చేస్తున్నారని అవి ఆవిర్భావ ఉత్సవాలు కావాలి ఆరంభ ఉత్సవాలని వారన్నారు. బీజేపీ ప్రభుత్వం కూడా 9 సంవత్సరాల పాలన పురస్కరించుకొని ప్రగతి నివేదిక అని చేస్తున్నారని 1000 కోట్లతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల డబ్బును ఈ విధంగా వ్యర్థంగా వాడుకుంటున్నారని 2024 జూన్ 2న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జిల్లా అధ్యక్షులు రోహిత్ రాష్ట్ర సెక్రటరీ కృష్ణ వర్ధన్, కిరణ్ కుమార్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేంద్రనాథ్ జయంతి



నవ తెలంగాణ -అచ్చంపేట

చనలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు అనేది.. మేధావి చెప్పిన మహనీయుడు మాజీ మంత్రివర్యులు పుట్టపాక మహేంద్రనాథ్ జయంతిని అచ్చంపేట నియోజకవర్గంలో శనివారం ప్రజా సంఘాలు దళిత సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ఆర్టీసీ బస్టాండు ముందు ఉన్న మహేం దర్ నాథ్ విగ్రహానికి పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్ల మెంట్ సభ్యులు పి .రాములు, సతీష్ మాదిగ, కౌన్సిలర్ గౌరీ శంకర్, మహబూబా అలీ, గుడ్డటి బాలరాజు, శంకర్ మాదిగ, మల్లికార్జున్ ఉన్నారు.

**తిమ్మాజిపేట్:** హైదరాబాద్ పట్టణంలో దళితు గిరిజన విద్యార్థుల చదువుల కోసం హాస్టల్లో నిర్మించిన వ్యక్తి సంఘసంస్కర్త మాజీ మంత్రివర్యులు కీర్తిశే షలు మహేందర్ నాథ్ అని కర్ణాటక రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవీందరనాథ్ ఐపీఎస్ అన్నారు. మహేందర్ నాథ్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ముందర ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీయవాదని గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. దళిత గిరిజనుల విద్యార్థుల చదువుల కోసం హాస్టల్లు ఏర్పాటు చేశారని వారు గుర్తు చేశారు. జిల్లాలో పేద దళితులకు భూములు ఇప్పించరని వారు కొనియాడారు. సత్యమార్గంలో నడవాలని అవినీతిని చేయొద్దని అన్నారు. అనంతరం వారికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, కృపానందం, నాయకులు స్వామి కొత్త వెంకటేష్, దానం జగన్, రాజ్, రాజు, గోపికృష్ణ, తిరుపతి, జంగయ్య, రమాకాంత్, శేఖర్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా సుపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ కల్పన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు యువకులు మహిళలు చిన్నపిల్లలు సైతం వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేర్కొ న్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబురావు, మేనేజర్ యాదయ్య, నాయకులు, మహిళలు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీరంకు కృతజ్ఞతలు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్లలో దీర్ఘకాలికంగాఉన్న లో ఓల్టేజ్, కరెంటు సమస్యను శాశ్వతంగా పరిస్కారం చేసి న ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి యాపట్ల ఉప సర్పంచ్ పబ్బతి అజయ్, యాపట్ల గ్రామ ప్రజలు రైతులు కృతజ్ఞతలు తెలిపా రు. గ్రామంలో దీర్ఘ కలికంగా ఉన్న లో ఓల్టేజ్ కరెంట్ సమస్య వలన స్థానిక ప్రజలు నిత్యం విద్యుత్ అసౌకర్యంతో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వివరించగా ఆయన వెంటనే స్పందించి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి విద్యుత్ ఏఈ, డీలతో మాట్లాడి యాపట్ల గ్రామానికి 25 కేవీ విద్యుత్ సిం గల్ ఫేస్ ట్రాన్స్‌ఫర్‌లను 4 ఇప్పించడం జరిగిందని ఉపసర్పంచ్ పబ్బతి అజయ్ కుమార్ తెలిపారు. అడిగిన వెంటనే విద్యుత్తు నుండి యాపట్ల గ్రామానికి శాశ్వత పరిష్కారం చేసినందుకు ఎమ్మెల్యేకు స్థానిక ఉపసర్పంచ్ అజయ్, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు వరి పంట దగ్ధం

- 1లక్ష 50 వేల రూపాయలు నష్టం

నవతెలంగాణ - తెలకపల్లి

ప్రమాదవశాత్తు కోతకొచ్చిన వరి పంట దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది బాధిత రైతు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్నరం గ్రామానికి చెందిన దుల్ల చిన్న ఉసేన్ తన వ్యవసాయ పొలంలో వరిపంట సాగు చేశారు. శుక్రవారం అర్థ రాత్రి ప్రమాదవ శాత్తు కోతకు వచ్చిన వరి పంట అగ్ని ప్రమాదానికి గురై వరి పంట తోపాటు పక్కనే ఉన్న స్ప్రింక్లర్ పైపులు కూడా అగ్నికి ఆహుతి అయ్యి దాదాపు రూ.1 లక్ష 50 వేల రూపాయల నష్టం జరిగినట్లు బాధితుడు దుళ్ళ చిన్న ఉసేన్ శనివారం తెలిపారు. వరి పంటకు గుర్తుతెలియని దుండగులు కావాలనే నిప్పు పెట్టి ఉంటారని బాధిత కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. నష్టపోయిన బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## బాల కార్మిక నిర్మూలన అందరి బాధ్యత

- ఎస్వీకే మండల కో-ఆర్డినేటర్

నవ తెలంగాణ -కోడేరు

బాల కార్మిక నిర్మూలన అందరి బాధ్యత అని శనివారం శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినో త్సవం వారోత్స వాలలో భాగంగా మైలారం, నార్య నాయక్ తండలో ర్యాలీ నిర్వహించి కమ్యూనిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కో-ఆర్డినేటర్ విజయమ్మ మాట్లాడుతూ.. బాలకార్మిక నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని దీనికోసం తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ సహకారం కావా లని నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి విద్యార్థి బడి మానివేయకుండా సక్రమంగా పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు పొందా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మషన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఎస్ఎంసీ చైర్మన్ రామకృష్ణ, ఎస్వీ కే సిబ్బంది చంద్రయ్య, పురుషోత్తం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రాజీతోనే సమస్యల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు

నవ తెలంగాణ -కందనూలు



రాజీమార్గంతో కేసుల పరిష్కారం పైకోర్టుల్లో అప్పీలు లేకుండా కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులకు పరిష్కారం చూపుతాయని జిల్లా న్యాయస్థానం జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానం వద్ద 2వ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సభలో జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు మాట్లాడుతూ .. కక్షిదారులు అహంకారానికి వెళ్లకుండా కేసులను తక్షణమే పరిష్కరించుకోవాలని కోరారు. సమాజంలో మహిళలు, న్యాయవాదులు, న్యాయధికారులు, కక్షిదారుల పాత్ర ఎంతో ఉందని అంద రూ సమిష్టిగా పనిచేసి సత్వర న్యాయం పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా సానుకూల దృక్పథంతో తమ పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. కక్షిదారులు తమ విలువైన సమయాన్ని కాలయాపన చేయకుండా కేసులు రాజీమార్గంలో పరిష్కారం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 2500 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. లోక్ అదాలత్‌ను ప్రజలు ఆశించిన స్థాయిలో సద్వినియోగం చేసుకోవటం లేదని ఆయన తెలిపారు. అందుకు ఉదాహరణగా బ్యాంకు రుణాలకు సంబంధించిన లావాదేవీల కేసులు 1000 పరిష్కరించాలని టార్గెట్ ఉన్నప్పటికీ కేవలం మూడు మాత్రమే పరిష్కారమయ్యాయని తెలిపారు. కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకొని రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించు కోవాలని ఆయన కోరారు. రైతుల సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కారమయ్యేలా జిల్లాలో రెండు రైతు వేదికల్లో ప్రత్యేక కోర్టు కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అమ్రాబాద్ మండలం మన్ననూర్ రైతు వేదిక పెద్దకొత్తపల్లి మండలం పెద్దకారపాముల రైతు వేదికల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ.. జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు వివిధ చట్టాల మీద అవగా హన ఏర్పరచడంతోపాటు అవసరమైన వారికి న్యాయ సహాయం అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నిర్వహించిన అవగాహనా సదస్సు కార్యక్రమాలు, పరిష్కరించిన కేసుల వివరాలను ఆమె తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు తప్పనిసరిగా వినియోగించుకొని ఆమె సూచించారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 2735 వివిధ రకాల కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ రెండోవ సీనియర్ సివిల్ జడ్జ్ మౌనిక, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రవీణ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, కేశవరెడ్డి, దేవిక, కోర్టు సిబ్బంది, పోలీసులు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు



నాగర్ కర్నూలు జిల్లాలో ఆది వారం జరిగే గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శనివారం సాయంత్రం ఒక ప్రకట నలో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్న ట్లు వెల్లడించారు. ఉద యం 10:30 గంటల నుంచి మ ధ్యాహ్నాం 1 గంటల వ రకు పరీక్ష జరుగుతుందని, 51 30 మంది అభ్యర్థులు హాజర వుతున్నారన్నారు. జిల్లాలో మొత్తం 19 కేంద్రాల్లో ఈ పరీక్ష జరుగుతుందని, నాగర్ కర్నూల్ లో 11, అచ్చంపేటలో 3కల్వకుర్తిలో 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు పాటించాలని తెలిపారు. పరీక్షకు హాజ రయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కేవలం చెప్పులు మాత్రమే ధరించి రావాల్సి ఉంటుంది. బూట్లు, బెల్ట్ ధరించి వచ్చే అభ్యర్థులను పరీక్షా కేంద్రానికి అనుమ తించబడదు. ఉదయం 8.15 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి పడుతుంది. ఉదయం 10.15 తర్వాత అభ్యర్థులను ఎవరిని పరీక్షా కేంద్రంలో కి అనుమతి బడదు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి తమ బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్,హాల్ టికెట్‌తో పాటు ఏదేని గుర్తింపు కార్డును మాత్రమే తీసుకు రావాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ వెంట సెల్ ఫోన్లు, చేతి గడియా రాలు, హెడ్ ఫోన్స్, బ్యాగులకు అనుమతి ఉండదు. అభ్యర్థులను ముందుగా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రానికి అనుమతిం చబడుతుంది. దివ్యాంగులకు పరీక్ష రాసే అభ్యర్థులు సంబంధిత అధికారులు జారీచేసిన పత్రాలతో పరీక్షా కేంద్రానికి హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. కొంతమంది అభ్యర్థుల హాల్‌టికెట్‌లపై ఫొటో ప్రింట్ మిస్‌అయితే అలాంటి అభ్యర్థులు మూడు ఫొటోలు వెంట తీసు కురావాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ -కందనూలు

మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన జంగేంద్రమ్మ ఇటీవల చెరుకు మిషన్‌లో చేయి పడి తీవ్రంగా గాయపడ్డారు. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితి ఉండడంతో ఈ విష యం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే హైదరాబాద్ నిమ్స్‌ఆస్పత్రిలో మెరుగైన వైద్యచికిత్స కోసం ఇటీవల సీఎం సహాయనిధి నుంచి రూ. 1 లక్ష 25 వేల రూపాయల ఎల్‌వోసీ లెటర్ మంజూరు చేయించి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు.

## సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారు

- మున్సిపల్ చైర్మన్ సత్యం



నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విజయవం తంగా అమలు అవుతున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథ కాలు అందుతున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. ప్రతి కుటుంబా నికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకం అంది స్తున్న ఘనత సీఎం కేసీఆ ర్‌కే దక్కుతుందని చెప్పారు. కమిషనర్ అశ్రుత్ కుమార్, ఆర్డీవో రాజేష్ కుమార్. స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బాలకృష్ణకు శుభాకాంక్షలు

నవ తెలంగాణ- అచ్చంపేట

తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 63 వ, జన్మ దినం సందర్భంగా టీడీపీ ఇన్చార్జి డాక్ట ర్ మోపతయ్య శనివారం హైదరాబాద్‌లో నందమూరి బసవతా రకం క్యా న్సర్ ఆస్పత్రిలోబాలయ్య బాబును శాలువా, పూలబొకేతో సన్మానించారు. జ న్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## బోర్డు నిబంధనల మేరకు సజావుగా నిర్వహించాలి



నవతెలంగాణ- కందనూలు

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 12 నుంచి ప్రారంభమవుతుందనేపథ్యంలో పరీక్షల నిర్వహకులైన చీఫ్ సూపరింటెండెట్స్, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెట్స్, డిపార్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ / సెట్టింగ్ స్క్వాడ్, కస్టోడియన్లకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ పరీక్ష నిర్వహణ కమిటీ కన్వీనర్ జి. వెంకటరమణ పాల్గొని బోర్డు నియమ నిబంధనలు వివరించారు. జిల్లాలో మొదటి సంవత్సర జనరల్ విద్యార్థులు 3511 మంది ఒకేషనల్ విద్యార్థులు 522 మంది హాజరవుతున్నారని, అదేవిధంగా 2262 మంది ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులు, 313 మంది ఒకేషనల్ విద్యార్థులు మొత్తంగా 6608 విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు రాయ బోతున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయము 9 గంటల నుండి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నము 2-30ని నుంచి 5-30ని వరకు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాఫ్ నియమించబడతారని విద్యార్థులకు ఆరోగ్య పరంగా ఏ విధమైన సౌకర్యం కలిగిన వారి సేవలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పరీక్షలు నిర్వహణకు సంబంధించి సరఫరా చేసిన పరీక్షల సామాగ్రి పంపిణీ చేశామన్నారు. పరీక్షల నిర్వహణలో అలసత్వం చేయ కుండా ఇంటర్ బోర్డు హ్యాండ్ బుక్‌లో సూచించిన నియమ నిబంధనల మేరకు పరీక్షా నిర్వహణ అధికారులు ఎక్కడ అలసత్వం లేకుండా జాగ్రత్తగా పనిచేయాలన్నారు.

## కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల11న, జరిగే సాహిత్య దినోత్సవం వేడుకలు కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించను న్నట్లు కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనం కార్యక్రమం ఇంతకుముందు అనుకున్నట్లుగా సహకార సంఘం సమావేశంలో కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత కార్యా లయాల సముదాయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. సాహిత్య దినోత్సవం కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పత్రిక ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేత

**గట్టు :** మండల పరిధిలోని అంతంపల్లిలో వాల్మీకి మహర్షి విగ్రహ నిర్మాణానికి రూ. 5,116 రూపాయలను తుమ్మలపల్లిలో అంతంపల్లి గ్రామ వాల్మీకి కమిటీ వారికి నగదను శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు రవినాయుడు పాల్గొన్నారు

## పింఛన్ పెంపుపై హర్షం

నవతెలంగాణ- ధరూరు

దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు వెయ్యి పెంచడంపై జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబు చంటి హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పింఛన్ మూడుసార్లు పెంచడం జరిగిందన్నారు. వికలాంగుల సంక్షేమ సంఘం తరపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్యాన్నదానానికి రూ. 25 వేల విరాళం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఉమామహేశ్వర క్షేత్రంలో జరుగుతున్న నిత్యఅన్నదానానికి భక్తులు రూ. 25 వేల నూటా పదహారు రూపా యలు విరాళంగా అందజేశారని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ శనివారం తెలిపారు. డిండి వాస్తవ్యులు కీ.శే వాడ కట్టు మనోహర్ జ్ఞాపకార్థకంగా వారి భార్య రాజేశ్వరి కుమారుడు, కోడలు సాయి వికాస్ ధర్మపత్ని ఝాన్సీ లక్ష్మి వారి కుమార్తె శ్రీనీత శనివారం ఉమామ హేశ్వర క్షేత్రాన్ని దర్శించుకొని స్వామి వారి సేవలలో పాల్గొన్నారన్నారు. దేవ స్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని, భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని ఎలాంటి ఇబ్బంది లేకుండా రూముల సౌకర్యం పార్కింగ్ షెడ్ సీసీ కెమెరాలు ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని తెలి పారు. నిత్య అన్నదానానికి విరాళాన్ని స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివా సులు, అర్చకులుపాల్గొన్నారు.



# ఘనంగా సుపరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ- కందనూలు

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావం, సమన్వయంతో పనిచేసి తెలంగాణలో సుపరిపాలన తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం సమీకృత కార్యాలయాల స ముదాయంలో జరిగిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవంలో ఆయన కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, ఎస్పీ కే. మనోహర్‌తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడే నాటికి పది జిల్లాలతో ఉన్న తె లంగాణ రాష్ట్రం పరిపాలన సౌలభ్యం కోసం 33 జిల్లా లుగా మార్చి జిల్లా యం త్రాంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. తాండా లను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది గిరిజనులకు స్వపరిపాలన, అవసరమైన సేవలు వారి ఇంటి వద్దకే తీసుకొచ్చారని ముఖ్య మంత్రి పరిపాలన దక్షతను కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల సౌకర్యార్థం 33 జిల్లాలు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాకు కలెక్టర్‌తో పాటు ప్రజల సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించడానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ, అదనపు కలెక్టర్ రెవె న్యూలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మండలాలు, గ్రామాలను విభజించి వాటి సంఖ్యను పెంచడం ద్వారా ప్రజలు ఎక్కువ దూరం వ్యయప్ర యాసాలు పడకుండా చూడటం జరిగిందన్నారు. పారదర్శకమైన సుపరిపాలన అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. ఎస్పీ కే. మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన ఎస్పీ కార్యాల యం, 4 కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాయని తెలిపారు. భద్రత విషయంలో ప్రజలకు నమ్మ కం కలిగించే విధంగా షి టీం, జిల్లాలో 118 సీసీ కెమెరాలు, 20 అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ మనుచౌదరి మా ట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడ్డాక అధికార వికేంద్రీకరణ చేపట్టి గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కాంమయ్యే విధంగా సుపరిపాలన తీసుకురావడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, అడిషనల్ ఎస్పీ రామే శ్వర్, జెడ్పీటీసీ శ్రీశైలం, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రన్ దినోత్సవంలో పాల్గొనాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 12న పోలీస్ శాఖ, క్రీడా శాఖవారి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ నుంచి తెలంగాణ రన్ ప్రారంభమై సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తాలో ముగుస్తుంది. ఈ తెలంగాణ రన్‌లో పాల్గొనదలచిన వారు ఉదయం 5.30 గంటలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కి రావాలన్నారు. తెలంగాణ రన్ దినోత్సవ వేడుకలలో జిల్లా యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
ఆదివారం 11 జూన్ 2023

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

- జడ్జీ కమలాపురం కవిత

నవ తెలంగాణ-అలంపూర్

లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం చేయవచ్చునని జడ్జీ కమలాపురం కవిత అన్నారు. శనివారం అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కమలాపురం కవిత మాట్లాడుతూ వ్యక్తుల మధ్య వివాదాలు ఏర్పడినప్పుడు రాజీమార్గం ద్వారా తగాదాలను పరిష్కారం చేసుకోవచ్చునని తద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. లోక్ అదాలత్ నందు కక్షిదారులు రాజీకావడం వల్ల అపరాధ రుసుము 4 లక్షల 72 వేల 4వందల రూపాయలు కోర్టుకు వచ్చాయని లోక్ అదాలత్ ఇంచార్జి సాయి తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపీ కార్తీక్, ఏజీపీ నరసింహులు, న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.



## పకడ్బందీగా గ్రూప్ -1 పరీక్షలు నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవతెలంగాణ -నారాయణపేటటౌన్

జిల్లాలో నేడు గ్రూప్ వన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఎస్పీ యస్ వెంకటేశ్వర్లుతో కలెక్టర్ కలిసి శనివారం ఉదయం పరీక్ష కేంద్రాల తనిఖీ చేశా రు. జిల్లాలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వాటిలో ద్వారక సెంట్రల్ స్కూల్, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల లను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో మౌళిక సదుపాయాల పై పరీక్ష కేంద్రంలో తిరిగి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో నెంబర్లనులను వేయాలన్నారు.ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూడాలన్నారు. కేంద్రాలలో దూరాన్ని పాటిస్తూ పరీక్షలు నిర్వహించే చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల బైట పటిష్ట భద్రతలను ఏర్పాటు చేయాలని ఎస్పీకి సూచించారు. రాయడానికి వచ్చిన వారిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలో అనుమతులను ఇవ్వాలన్నారు. జిల్లాలో మొత్తం 2131మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, సీఐ రవి బాబు, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

నవ తెలంగాణ -కృష్ణ

తెలంగాణలో ప్రతి కుటుంబానికి గడపగడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల భాగంగా శనివారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అప్పటి సమైక్య రాష్ట్రంలో అడుగడుగున సంక్షోభమే ఎదుర్కొన్నామని నేడు స్వరాష్ట్రంలో మాత్రం తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సుపరి పాలన అందించి గడపగడపకు సంక్షేమ ఫలాలు అందుతు న్నాయన్నారు. తెలంగాణ వచ్చాక కొత్త మండలంగా ఏర్పడిన మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తుందని తెలిపారు. ఇక్కడున్న కొత్త రైల్వే లైన్ మరియు రెండు జాతీయ రహదా రులు ఏర్పడడానికి ఎంతో తన వంతు కృషి చేశానని తెలిపారు. మండలానికి కొత్తగా ప్రాథమిక వైద్యకేంద్రానికి కోటిపది లక్షలు మంజూరైయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మండలానికి చేసిన పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమా పాటిల్, ఈశ్వర్ గౌడ, జెడ్పీటీసీ తనయుడు శివరాజ్ పాటిల్, సర్పంచుల అధ్యక్షుడు



వై శివప్ప, రాధా మ హదేవ్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో విజయలక్ష్మి కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, మాజీ సర్పంచ్ మహదేవ్, గజ్జీ ఆంజనేయులు, బీఆర్ఎస్ అధ్యక్షులు విజయగౌడ, కార్యదర్శి మొనేశ్, నాయకులు నగప్ప, రమేష్, మ్యకల్ సురేష్, వివి ధశాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేసే వరకు పోరాడుదాం

- జిల్లా కార్యదర్శి బి.రాము




నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన బి. నరసింహులు, పార్టీ మండల కార్యదర్శి వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చి జూన్ 2 నాటికి దశబ్ధ గడుస్తున్నా కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. కోటి ఆశలతో విద్యార్థి యువకులు, ఉద్యోగులు సకల జనులు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి ఈ రాష్ట్రం కోసం బలిదానం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్ల నియామకాలు ఉద్యోగాలు ఉపాధి దొరుకుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో హంగు ఆర్భాటాలు చేస్తున్నారన్నారు. పేదలకు మాత్రం చేసింది ఏమీ లేదన్నారు. పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ.. బంగారు తెలంగాణలో పేదల బతుకులు మారలేదన్నారు. పేదలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ డివిజన్ నాయకులు, చెన్నారెడ్డి, హాజీ మలంగ్, నారాయణ పట్టణ సహాయ కార్యదర్శి, అంజి మండల నాయకులు, రాములు, రామాంజనేయులు, అంబాదాస్, నర్సిం హ, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సలీం, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాన్ని వేగవంతం చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి.



నవతెలంగాణ -ధరూర్

గట్టు ఎత్తిపోతల పథకాన్ని వేగవంతం చేయాలని, నెట్టెంపాడు ముంపు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. ఈ నెల 12 న జరిగే సీఎం కేసీఆర్ పర్యటన జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేదిగా అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లే వేదికగా ఉపయోగపడాలని అన్నారు. జిల్లా రాష్ట్రంలో నే అక్షరాస్యత లో అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉందని జిల్లాకు వెంటనే మెడికల్ కళాశాల వెంటనే మంజూరు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరంతరం పడిగాపులు కాస్తున్నారని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించక పోవడంతో నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా అర్హులైన వారికి పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని, స్థలం ఉన్నవారికి నిర్మాణంకోసం రూ. 5 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి రేపల్లె దేవదాసు, జి.రాజు పరం జ్యోతి, వివి నర్సింహ, ఉప్పేర్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సేవలను విస్తృతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మహ్మద్ అబ్దుల్ రఫీ లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవా లని కక్షిదా రులకు ఆదేశించారు. సీనియర్ సివిల్ జెడ్జి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జి.శ్రీని వాస్ జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ మార్గంతో ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలిపారు. ఇందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియపర్చి రాజీ కుదుర్చుకోవచ్చని సూచించారు. లోక్ అదాలత్లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్, రోడ్డు ప్రమాదాలు, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, విద్యుత్తు, చోరీ, వినియోగదారుల ఫోరం, ట్రాఫిక్, ఇ-చలాన్, ప్రీలిటిగేషన్కు సంబంధించి 189 పెండింగ్ కేసులను గుర్తించామన్నారు. అవి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.




అన్ని కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరిం చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్, బార్ వైస్ ప్రెసిడెంట్ నందు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్



నవ తెలంగాణ- ఊట్కూర్

సమ్మర్ క్యాంప్ నిర్వహించడం గొప్ప విషయమని సమ్మర్ క్యాంపులో విద్యార్థు లు చదవడం రాయడం చిత్రలేఖనం ఆటలు వంటి అంశాలలో చాలా ఆనందంగా పాల్గొనడం అలాగే ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవడం జరిగిందని మల్లేపల్లి సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు. మండల పరిధిలోని మల్లేపల్లిలోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే నూతన విద్యా సంవత్సరానికి ఈ సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు విద్య బోధ నలు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కా ర్యక్రమంలో ఉపాధ్యాయుల బృం దం, వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ -నారాయణపేటటౌన్

జిల్లాలో 07 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 2132 అభ్యర్థులు ఆదివారం టీఎస్పీఎస్సీ వారు నిర్వహించబోయే గ్రూప్-1 పరీక్షకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 07 పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తులో అడిషనల్ ఎస్పీ 1, డీఎస్పీ-1, సీఐలు-04, ఎస్సైలు 07, ఏఎస్ఐలు, హెచ్‌సీలు, పీసీలు మొత్తం 70మంది పోలీసు అధి.కారులు, సిబ్బందితో పరీక్ష కేంద్రాల వద్ద



పటిష్ఠభద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ వంద మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గం ట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 8:30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారు. అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఎస్పీ తెలిపారు.

## సీఎం సభ ప్రాంగణం స్థల పరిశీలన

నవతెలంగాణ -ధరూరు

జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ ఈనెల 12న గద్వాలకు విచ్చేస్తున్న సందర్భంగా బహిరంగ సభ ప్రాంగణ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గం ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొంగళ్ల రంజిత్ కుమార్ జన్మదినం



నవతెలంగాణ -ధరూరు

మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల కార్యాల యంలోని బహుజన నాయకుడు నడిగడ్డ ముద్దుబిడ్డ ప్రశ్నించే గొంతుక ప్రియతమ నాయకుడు గొంగళ్ల రంజిత్ కుమార్ జన్మదిన సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు సమితి నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈ నడిగడ్డ ప్రాంతంలో బహుజన నాయకుడు గొంగళ్ల రంజిత్ బహుజన నాయకత్వాన్ని నిలబెట్టడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ఎల్లవేళలా ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నీతి,నిజాయితీ, నిక్కచ్చితో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేదవర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా అలుపెరుగని పోరాటం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రాము, నాయకులు ధరూర్ జగదీ ష్, గోపాల్, రాము, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధం చేయాలి

నవతెలంగాణ- ధరూరు

ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించనున్న సమీకృత కలెక్టర్ కార్యాలయం (ఐడీవోసీ)లో ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి, ఎస్పీ నూతన భవనాలను మంత్రి పరిశీలించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయా లన్నారు. స్వాగత ఏర్పాట్లు, కలెక్టర్ ఛాంబర్, కాన్ఫరెన్స్ హాల్ ఇతర విభాగాలలో ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ఎస్పీ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించి అక్కడి విభాగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ సృజన, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- ధరూరు

జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి సన్నిధిలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఆదివారం ఉదయం10 గంటలకు జిల్లా ఆర్య వైశ్య మహాసభ మొదటి సమావేశం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు మేడిశెట్టి బాల స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గద్వాల పట్టణ, మండల, గ్రామాల ఆర్య వైశ్యలందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవం



నారాయణపేట టౌన్‌లో..



ధరూర్‌లో..

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పరిపాలన విస్తరించి ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని జెడ్పీ చైర్‌పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం స్కిల్ సెంటర్ డీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా ప్రగతి నివేదిక పుస్తక ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో నారాయణపేట జిల్లాగా మారిందని అలాగే నాలుగు కొత్త మండలాలు ఏర్పడ్డాయన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కా ర్యక్రమాల ద్వారా గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయని వీటిలో అధికారులు బాగా పనిచేశారని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు ఇంకా కృషి చేయాలని కోరారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రజలు ఇబ్బందులు పడ కుండా ప్రజల దగ్గరికి పరిపాలన నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రజలకు సుపరిపాలన అందించేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ఈ ప్రాంతం జిల్లాగా మారడం మండలాలు అదనంగా ఏర్పాటు కావడం తాండాలు గ్రామ పంచాయతీలు కావడం ఇవన్నీ సుపరిపాలనలో భాగమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు ఖుషి ఫలితంగా జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కొన్ని కార్యాలయాల్లో సిబ్బంది తక్కువగా ఉన్న అధికారులు కృషి ఫలితంగా జిల్లా ముందుకు సాగి పోతుందని ఇది అధికారుల కృషి అని కలెక్టర్ అభినందించారు. ఇంకా జిల్లా అభివృద్ధిలో అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లా వెనుకబడిన జిల్లా అయినా ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న జిల్లాగా అధికారులకు పరిపాలన రంగంలో ప్రతి ఉద్యోగి సహకారం అందించి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. జిల్లాలో శాంతి పరిరక్షణకోసం పోలీసు శాఖ కృషి చేస్తుందని జిల్లాలో 11 పోలీస్ స్టేషన్లో సుపరిపాలన దిశగా పనిచేస్తుం దన్నారు. 15 వెహికల్స్ నారాయణ పేటలో పెట్రలోంగ్ నిర్వ హించడం జరుగు తుందన్నారు. షీ టీమ్స్ వారు ఉన్నారన్నారు. సీసీ కెమెరాస్ ద్వారా నిరంతరం నిఘా పర్యవేక్షణ ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం. జ్యోతిరాజు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగోలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ధరూర్

శనివారం సీఎస్ణీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవానికి కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. గతంలో పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా ఏర్పాటు చేసుకుని తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చుకుని ప్రజల వద్దకు పాలన తెలంగాణా ముఖ్య మంత్రి తీసుకువ చ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయాలు, ఎస్పీ కార్యాలయాలు నిర్మించుకొని ప్రజలకు మరింత సేవలు చేరువైనట్లు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను ఈ నెల 12న ముఖ్యమంత్రి ప్రారంభి స్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉద్యోగులు కృషిచేసి జిల్లాలో మరింత అభివృద్ధి చేస్తారని ఆమె కోరారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సంక్షేమంకోసం తీసుకురావడం జరిగిందన్నారు. అట్టి సంక్షేమ ఫలాల ఫలితమే ఈరోజు దశాబ్ది ఉత్సవాలలో విజయాలుగా చెప్పుకుంటున్నామన్నారు. ఈ నెల 12న ఐడీవోసీ భ వనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్నందున ఇకనుండి అందరం ఒకే చోట ఉండి పనిచేస్తామని అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్‌చౌహా న్, ఆర్‌డీవో రాములు, వడ్డేపల్లి మున్సిపల్ చైర్మెన్ అరుణ, ఎస్‌ఈ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో ముగ్గురు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ- ధరూరు

అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీ యస్థాయి టాలెంట్ టెస్ట్‌కు జోగులాంబ గద్వాలకు చెందిన ముగ్గురు క్రీడా కారులు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీటు బీహార్ రాష్ట్రంలో పాట్నా ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు 23లో జరిగాక జోగులాంబ గద్వాల జిల్లా నుంచి 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు బి రాజేందర్ రాజు జి హర్షవర్ధన్ రెడ్డి ఎండీ మునాఫ్ టాలెంట్ టెస్ట్‌కు కోచింగ్ క్యాంప్‌కు ఎంపికైయ్యారు. వీరు భూపాల్ మధ్యప్రదేశ్‌లో జరిగే క్యాంప్‌కు ఈ నెల 20 నుంచి జూలై 5వరకు పాల్గొంటున్నారు. జాతీయస్థాయిలో జరిగే శిక్షణ శిబిరానికి గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముగ్గురు విద్యార్థులను శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబర్, కౌన్సిలర్ శ్రీను, కో-ఆప్షన్ నెంబర్ మోబిన్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీసన్న, సెక్రెటరీ సతీష్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ నగేష్‌బాబు, వెంకట్‌రాములు, అంజి, అశోక్ పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు

నవతెలంగణ -ధరూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కేఎస్ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య కుమార్తె నిశ్చితార్థానికి మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

నవతెలంగాణ- ధరూరల్

నేడు స్వరాష్ట్రంలో మాత్రం గడపగడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కేటిదొడ్డి మండల జెడ్పీటీసీ కే.రాజశేఖర్ గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణ శివారులోని సీఎస్ణీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ వల్లూరుక్రాంతి, జెడ్పీచైర్ పర్సన్ సరిత ఈ కార్యక్రమంలో పాల్గొని కులవృత్తుల వారికి 1లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కే. రాజశేఖర్ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

దామరగిద్ద మండలం కందేన్ పల్లిలో గొల్ల భీమప్ప అనే రైతు ఆవు మేతమేయాడానికి వెళ్లి కరెంటు వైర్లు తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఆవు విలువ దాదాపు రూ.50వేలు ఉంటుందని రైతు తెలియచేశాడు. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరారు.

